పెరోల్‌పై బయటకొచ్చి..

అడ్డగుట్ట, మార్చి 1: హత్య కేసులో యావజ్జీవ శిక్ష పడి, పెరోల్‌పై బయటకు వచ్చి తప్పించుకు తిరుగుతున్న ఓ ఖైదీని వారాసిగూడ పోలీసులు శుక్రవారం అదుపులోకి తీసుకున్నారు. చిలకలగూడ ఏసీపీ జైపాల్‌రెడ్డి, వారాసిగూడ ఇన్‌స్పెక్టర్ శంకర్ కథనం ప్రకారం.. సుబ్రహ్మణ్యం తిలక్ అలియాస్ తిలక్ రాజ్ (40) 2003లో జరిగిన ఒక హత్య కేసులో నేరం రుజువైంది. దీంతో అతడికి 2005లో న్యాయస్థానం యావజ్జీవ కారాగార శిక్షను విధించింది. 2020లో 30 రోజుల పెరోల్‌పై విడుదలైన అతడు.. పెరోల్ కాలం ముగిసినా జైలు అధికారుల ముందు లొంగిపోలేదు. చిరునామాలు మారుస్తూ, తప్పించుకునేందుకు ప్రయత్నించాడు. తన వివరాలు వెల్లడి కాకుండా తాత్కాలిక ఉద్యోగాలు చేస్తూ కుటుంబంతో గడుపుతున్నాడు. సోషల్ మీడియా అప్లికేషన్లను వినియోగించి, శుక్రవారం మధ్యాహ్నం చాకచక్యంగా తిలక్‌ను వారాసిగూడ పోలీసుల అదుపులో తీసుకున్నారు. అతడిని న్యాయస్థానం ముందు ప్రవేశపెట్టనున్నట్లు పోలీసులు తెలిపారు.

సైబర్ మోసాలు

పార్ట్‌టైమ్, ట్రేడింగ్ పేరుతో బాధితులకు వల

ప్రధాన సైబర్‌ముఠాతో కలిసి చీటింగ్

వేర్వేరు ఘటనల్లో నలుగురు సైబర్‌చీటర్స్ అరెస్ట్

వివరాలు వెల్లడిస్తున్న సీసీఎస్ సైబర్ క్రైమ్ డీసీపీ కవిత

సిటీబ్యూరో, మార్చి 1 (నమస్తే తెలంగాణ): పార్ట్‌టైమ్ ఉద్యోగాల పేరుతో రూ. 500 ఎరవేసి లక్షలు దోచేస్తున్న సైబర్‌నేరగాళ్ల ముఠాకు చెందిన ఇద్దరు నిందితులను సీసీఎస్ సైబర్‌క్రైమ్ పోలీసులు అరెస్ట్ చేశారు. సైబర్‌క్రైమ్స్ డీసీపీ కవిత కథనం ప్రకారం.. గుజరాత్ సూరత్‌కు చెందిన అబ్దుల్లా ఫరూఖ్ జోంజున్య, ముంబైకి చెందిన సివిల్ కాంట్రాక్టర్ మహ్మద్ షోయాబ్ బాబ్లూ ఖాన్ సైబర్‌నేరగాళ్ల ముఠాతో చేతులు కలిపారు. పార్ట్‌టైమ్ జాబ్ అంటూ.. మెసేజ్‌లు పెట్టి ఆ తరువాత రూ. 500 పార్ట్‌టైమ్ జాబ్ చేసినందుకు మీకు వచ్చాయంటూ ఎరవేస్తూ, ఆ తరువాత టాస్క్‌లు, పెట్టుబడి పేరుతో డిపాజిట్లు చేయిస్తున్న సైబర్‌నేరగాళ్లు అమాయకుల నుంచి లక్షల రూపాయలు దోచుకుంటున్నారు. ఈ విధంగా నగరానికి చెందిన ఒక బాధితుడిని రూ. 2.38 లక్షలు ముంచేయడంతో సైబర్‌క్రైమ్ ఠాణాలో ఫిర్యాదు చేశాడు. కేసు నమోదు చేసిన ఇన్‌స్పెక్టర్ ఎస్.నరేశ్ నేతృత్వంలోని బృందం దర్యాప్తు చేపట్టింది. బాధితుడు డిపాజిట్ చేసిన బ్యాంకు ఖాతాల ఆధారంగా నిందితుడు ముంబైకి చెందిన మహ్మద్ షోయబ్ బాబ్లూ ఖాన్‌ను గత నెల 24న అరెస్టు చేశారు. అతడిచ్చిన సమాచారంతో మరో నిందితుడు అబ్దుల్లా ఫరూఖ్ జోంజున్యను రెండు రోజుల కిందట అరెస్టు చేశారు.

ఒక్క ఖాతాలో రూ. 4.5 కోట్లు..

సివిల్ కాంట్రాక్టర్ షోయబ్ బాబ్లూ షెల్ కంపెనీల పేరుతో బ్యాంకు ఖాతాలు తెరిచి.. అబ్దుల్లా ఫరూఖ్‌కు అందిస్తుండటంతో.. అమాయకులకు మోసపూరిత మాటలు చెప్పి వాళ్ల నుంచి ఆయా ఖాతాల్లో డబ్బులు డిపాజిట్ చేయిస్తున్నాడు. ఒక్క ఖాతాలోనే రూ. 4.5 కోట్ల లావాదేవీలు జరిపినట్లు పోలీసులు గుర్తించారు. నిందితులిద్దరిని అరెస్టు చేసి, బ్యాంకు ఖాతాలను ఫ్రీజ్ చేశారు. నిందితులిద్దరికి 42 కేసులతో సంబంధం ఉండగా.. ఆరు కేసులు తెలంగాణ రాష్ట్రానికి చెందినవిగా పోలీసులు పేర్కొన్నారు. వివిధ బ్యాంకులకు సంబంధించి పదుల సంఖ్యలో చెక్ బుక్‌లు, పాస్‌బుక్‌లు, డెబిట్ కార్డులు, సిమ్ కార్డులు, కంపెనీల నకిలీ రబ్బర్ స్టాంప్‌లతో పాటు రూ. 5 లక్షల నగదును నిందితుల వద్ద నుంచి సీజ్ చేశారు.

అంతర్జాతీయ కంపెనీతో ట్రేడింగ్ అంటూ..

వాట్సాప్, టెలిగ్రామ్‌లో పరిచయమైన సైబర్‌నేరగాళ్లు బాధితుడికి సౌత్ ఆఫ్రికాకు చెందిన ఉకుచుమ ఫైనాన్స్ సర్వీస్ (ప్రై) లిమిటెడ్ కంపెనీ ఆన్‌లైన్ స్టాక్ ట్రేడింగ్ నిర్వహిస్తుందని, అందులో ట్రేడింగ్ అకౌంట్ తెరిచి, రోజు వారీగా ట్రేడింగ్ చేస్తే భారీ లాభాలొస్తాయంటూ నమ్మించి.. రూ. 66.56 లక్షలు మోసం చేశారు. బాధితుడిచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని ఇన్‌స్పెక్టర్ నరేశ్ బృందం దర్యాప్తు చేపట్టి.. సైబర్‌నేరగాళ్లతో చేతులు కలిపిన గుజరాత్‌కు చెందిన ఠాకూర్ కుల్దీప్ సిన్హా అరవింద్‌కుమార్, వాఘేల రుత్‌రాజ్ ఘన్‌శ్యామ్ సింగ్‌ను అరెస్ట్ చేశారు. బాధితుడితో తొలుత తక్కువ మొత్తంలో పెట్టుబడి పెట్టించి.. లాభాలు చూపించారు. ఆ తరువాత పెద్ద మొత్తంలో పెట్టుబడి పెట్టించి మోసం చేశారు. ఇందులో వాఘేలా బ్యాంకు ఖాతాలు తెరిచి.. కుల్దీప్ సిన్హాకు అందిస్తున్నాడు. ప్రధాన సైబర్‌నేరగాళ్లు వాటిని వినియోగిస్తూ.. బాధితులను మోసం చేయగా వచ్చిన డబ్బును ఆయా ఖాతాల్లో డిపాజిట్ చేయిస్తున్నారు. ఈ నేపథ్యంలో నిందితులకు సంబంధించిన బ్యాంకు ఖాతాల్లో రూ. 4 కోట్ల టర్నోవర్ నిర్వహించారు. ఈ ఖాతాలపై దేశ వ్యాప్తంగా ఐదు కేసులు నమోదు కాగా, తెలంగాణలో రెండు కేసులు నమోదయ్యాయి.

తండ్రీకొడుకుల చీటింగ్

నగలు కొనుగోలు చేసి.. వ్యాపారికి రూ.16 లక్షలు టోపీ

బంజారాహిల్స్, మార్చి 1: ఆభరణాల సంస్థ నిర్వాహకుడిని నమ్మించి.. మోసం చేసిన వ్యక్తులపై ఫిలింనగర్ పోలీసులు చీటింగ్ కేసు నమోదు చేశారు. పోలీసుల కథనం ప్రకారం.. మెహిదీపట్నంలో నివాసముంటున్న సయ్యద్ సలీముద్దీన్ షేక్‌పేట సమీపంలోని ద్వారకానగర్‌లో 'టీయారా జ్యువెలరీ' పేరుతో ఆభరణాల షాపు నిర్వహిస్తున్నాడు. ఏడాది కిందట సికిందర్ అనే వ్యక్తి సలీముద్దీన్ నగల దుకాణానికి వచ్చాడు. తాను అమెరికాలో ఉంటానని, తనకు కెమికల్స్ పరిశ్రమలు ఉన్నాయని పరిచయం చేసుకున్నాడు. కొన్ని ఆభరణాలు కొనుగోలు చేశాడు. అప్పటి నుంచి తరచూ సలీముద్దీన్‌కు కాల్స్ చేశాడు. కొద్ది రోజుల తర్వాత.. తాను గల్ఫ్ ప్రాంతంలో వ్యాపార విస్తరణకు ప్రయత్నిస్తున్నానని, నమ్మకమైన భాగస్వామి కోసం చూస్తున్నానని నమ్మబలికాడు. ఇదే క్రమంలో గతేడాది డిసెంబర్‌లో సలీముద్దీన్‌కు ఫోన్ చేసిన సికిందర్.. తాను కుటుంబసభ్యులతో కలిసి హైదరాబాద్‌కు వచ్చానని, అనుకోకుండా ఓ పెళ్లికి హాజరు కావాల్సి ఉన్నదని చెప్పాడు. తన భార్య ఆభరణాలు తెచ్చుకోలేదని, వెంటనే కొన్ని ఆభరణాలు పంపిస్తే డబ్బులు పంపిస్తానని నమ్మబలికాడు. ఆభరణాలు తీసుకునేందుకు తన కొడుకు అర్జున్ వస్తాడని చెప్పాడు. మరుసటిరోజు తన కొడుకు అర్జున్‌ను నగల దుకాణానికి పంపించాడు. సుమారు రూ.24 లక్షల విలువైన 36 తులాల బంగారు ఆభరణాలు కొనుగోలు చేసి.. రూ.4.5లక్షలు అడ్వాన్స్‌గా చెల్లించాడు. మిగిలిన 18.68 లక్షలు హిమాయత్‌నగర్‌లో ఉన్న తన స్నేహితుడి అకౌంట్ నుంచి పంపిస్తామని నమ్మించాడు. కాగా, మరుసటి రోజు నుంచి పలు కారణాలు చెప్పడం ప్రారంభించాడు. తాను అమెరికా వెళ్లిపోయాయని, బ్యాంకులో గన్ షూటింగ్ కారణంగా టెక్నికల్ ఇష్యూ వచ్చిందంటూ..ఒకసారి, ఇతర తన అకౌంట్ సీజ్ అయ్యిందని మరోసారి గడువు తీసుకున్నాడు. జనవరి 11న కాల్ చేయగా.. తనకు మూడు వారాల గడువు ఇస్తే డబ్బులు పంపిస్తానని చెప్పి ఫోన్ స్విచ్ఛాఫ్ చేశాడు. అతడి కొడుకు అర్జున్‌కు ఫోన్ చేయగా.. తాను మళ్లీ చేస్తానంటూ కట్ చేశాడు. ఇదిలా ఉండగా.. ఈ నెల 26న సికిందర్ కొడుకు అర్జున్ ఫోన్ నుంచి ఒక మెసేజ్ వచ్చింది. తన తండ్రి సికిందర్ చనిపోయాడంటూ మెసేజ్ పెట్టాడు. దీంతో అతడికి కాల్ చేయగా.. ఫోన్ స్విచ్ఛాఫ్ ఉంది. దీంతో తండ్రీకొడుకులు కలిసి తనను మోసం చేశారంటూ బాధితుడు సలీముద్దీన్ శుక్రవారం ఫిలింనగర్ పోలీసులకు ఫిర్యాదు చేశాడు. పోలీసులు కేసు నమోదు చేసి, దర్యాప్తు చేపట్టారు.

సిబిల్ స్కోర్ పెంచుతామంటూ..

సిటీబ్యూరో, మార్చి 1 (నమస్తే తెలంగాణ): సిబిల్ స్కోర్ పెంచుతామంటూ నమ్మిస్తూ మోసాలకు పాల్పడుతున్న పాత నేరస్తుడిని ఏపీలోని నందిగామ్‌లో సీసీఎస్ పోలీసులు అరెస్టు చేశారు. నందిగామ్‌లో ఫాస్ట్ ఫుడ్ సెంటర్ నిర్వహిస్తున్న సోమవరపు పవన్ సాయిరామ్ పలువురికి సిబిల్ స్కోర్ పెంచుతానంటూ ఆధార్, పాన్‌కార్డు తీసుకుంటాడు. వాటిని ఉపయోగించి ఎల్క్ట్రానిక్ వస్తువులు, రుణాలు తీసుకుంటూ మోసాలకు పాల్పతుండటంతో పలువురు సీసీఎస్ పోలీసులకు ఫిర్యాదు చేశారు. నిందితుడు గతంలోను బెంగళూర్‌లో కూడా ఇలాంటి మోసాలు చేయడంతో అక్కడి పోలీసులు కూడా అరెస్టు చేశారు.

ఐఏఎస్ కావాలనుకొని.. చీటర్ అయ్యాడు

మల్టీ నేషనల్ కంపెనీలో ఉద్యోగాలంటూ మోసం

బాచుపల్లి సీతయ్య అరెస్టు

సిటీబ్యూరో, మార్చి 1 (నమస్తే తెలంగాణ): తాను మల్టీనేషనల్ కంపెనీలో పనిచేస్తున్నానని, అందులో ఉద్యోగం ఇప్పిస్తానంటూ నమ్మించి మోసాలకు పాల్పడుతున్న వ్యక్తిని సీసీఎస్ సైబర్‌క్రైమ్ పోలీసులు అరెస్టు చేశారు. నిందితుడు సివిల్ సర్వీసెస్ ఉద్యోగం కోసం ప్రయత్నించి విఫలమయ్యాడని పోలీసులు తెలిపారు. ఈ వివరాలను సైబర్‌క్రైమ్ డీసీపీ శుక్రవారం విలేకరుల సమావేశంలో వెల్లడించారు. బాచుపల్లికి చెందిన కె.సీతయ్య సివిల్ సర్వీసెస్ పరీక్షలు రాసి, 2019-20లో మెయిన్స్ పాసయ్యాడు. అయినా.. ఉద్యోగం సాధించలేకపోయాడు. ఈ క్రమంలోనే ఆన్‌లైన్ గేమ్స్, చెడు అలవాట్లకు బానిసై ఆర్థికంగా ఇబ్బందులు ఎదుర్కొంటున్నాడు. దీంతో అక్రమ మార్గాల్లో డబ్బు సంపాదనపై దృష్టి సారించాడు. ఇందుకు కార్ పూలింగ్ నిర్వహించే బ్లా బ్లా అప్లికేషన్‌ను ఆయుధంగా వాడుకున్నాడు. కార్ పూలింగ్‌లో విజయవాడ, తదితర ప్రాంతాలకు వెళ్లాడు. ఆ సమయంలో తన తోటి ప్రయాణికులను పరిచయం చేసుకొని తాను ఎర్కిసన్ గ్లోబల్ ఇండియా ప్రైవేట్ లిమిటెడ్‌లో సీనియర్ ఎంప్లాయిగా పనిచేస్తున్నానంటూ చెప్పుకుంటూ.. అందులో ఉద్యోగాలున్నాయని, కావాలంటే ఇప్పిస్తామంటూ నమ్మించాడు. ఇందుకు రూ. 2.5 లక్షల వరకు ఖర్చవుతుందంటూ చెప్పాడు. కార్ పూలింగ్‌లో విజయవాడకు వెళ్తుండగా గౌతంకుమార్ అనే వ్యక్తి పరిచయమయ్యాడు. అతడు చెప్పిన మాటలు విని, పవన్‌కుమార్ అనే తన స్నేహితుడికి సీతయ్య నంబర్ ఇచ్చాడు. పవన్‌కుమార్.. సీతయ్యకు ఫోన్‌చేసి మాట్లాడటంతో ఉద్యోగం ఇప్పిస్తానంటూ నమ్మించి.. రూ.2.5 లక్షలు వసూలు చేశాడు. ఆ తరువాత నకిలీ అపాయింట్‌మెంట్ లెటర్ ఇచ్చి, రెండు నెలల తరువాత ఉద్యోగంలో చేరాలంటూ సూచించాడు. బాధితుడు కంపెనీకి వెళ్లి ఆరాతీయగా.. అదంతా ఫేక్ అని తేలడంతో పోలీసులకు ఫిర్యాదు చేశాడు. పోలీసులు కేసు నమోదు చేసి, దర్యాప్తు చేపట్టారు.

నకిలీ ఫింగర్ ప్రింట్స్‌తో రూ.86 లక్షలు టోకరా

సిటీబ్యూరో, మార్చి 1 (నమస్తే తెలంగాణ): పారిశుధ్య కార్మికుల పేరుతో నకిలీ ఫింగర్ ప్రింట్స్ తయారు చేసి.. రెండేండ్లుగా జీహెచ్‌ఎంసీ నిధులు రూ.86.40 లక్షలను దుర్వినియోగం చేసిన ఇద్దరు శానిటేషన్ ఫీల్డ్ అసిస్టెంట్లను టాస్క్‌ఫోర్స్ పోలీసులు అరెస్టు చేశారు. టాస్క్‌ఫోర్స్ డీసీపీ రష్మీ పెర్మాల్ కథనం ప్రకారం.. జీహెచ్‌ఎంసీ అంబర్‌పేట్ సర్కిల్-16లో పి.శివయ్య ఉమేశ్, జె.శివరామ్ శానిటరీ ఫీల్డ్ అసిస్టెంట్లుగా పనిచేస్తున్నారు. రూపేశ్ ఎడ్యుకేషనల్ సొసైటీ నిర్వహిస్తున్న ఈ కాంట్రాక్ట్‌లో ఈ ఇద్దరు పనిచేస్తున్నారు. వీరి వద్ద 35 మంది కార్మికులు పనిచేస్తున్నారు. రోజువారీగా విధులకు హాజరయ్యే కార్మికుల బయోమెట్రిక్ తీసుకోవాలి. అయితే, రోజు పనికి రాకున్నా.. కార్మికుల హాజరు వేసేలా ఆయా కార్మికుల చేతి వేలు ముద్రలతో నకిలీ ఫింగర్ ప్రింట్స్ తయారీకి ప్లాన్ చేశారు. యూట్యూబ్‌లో ఫింగర్ ప్రింట్స్ తయారు చేసే విధానాన్ని చూసి 35 మంది కార్మికుల సింథటిక్ వేలిముద్రలు తయారు చేసి, రోజూ 20 మంది కార్మికులు పనికి రాకున్నా.. హాజరు వేస్తూ నెలకు రూ. 3.6 లక్షలు జీహెచ్‌ఎంసీని నుంచి డ్రా చేస్తున్నారు. ఈ తతంగం రెండేండ్లుగా సాగుతోంది. ఈ ఇద్దరు రూ.86,40,000 జీహెచ్‌ఎంసీ సొమ్మును కాజేశారు. సెంట్రల్ జోన్ టాస్క్‌ఫోర్స్ ఇన్‌స్పెక్టర్ రాజునాయక్ బృందానికి అందిన విశ్వసనీయ సమాచారం మేరకు ఇద్దరు నిందితులను అరెస్టు చేసి, సొత్తు స్వాధీనం చేసుకున్నారు.

డబ్బుల విషయంలో కత్తితో దాడి.. ఒకరి మృతి

మారేడ్‌పల్లి, మార్చి 1: డబ్బుల విషయంలో నెలకొన్న వివాదంలో ఓ వ్యక్తి మరో వ్యక్తిపై కత్తితో దాడిచేసి దారుణంగా హత్య చేశాడు. ఈ ఘటన మారేడ్‌పల్లి పోలీసు స్టేషన్ పరిధిలో జరిగింది. పోలీసుల కథనం ప్రకారం.. మల్కాజిగిరి దయానంద్‌నగర్ ప్రాంతానికి చెందిన మహ్మద్ ఇమ్రాన్ (25) రెండేళ్ల కిందట వెస్ట్ మారేడ్‌పల్లి ప్రాంతానికి చెందిన యువతిని ప్రేమ వివాహం చేసుకున్నాడు. మహ్మద్ ఇమ్రాన్ ఏసీ టెక్నిషియన్. ఇదిలా ఉండగా.. నేపాల్‌కు చెందిన సందీప్ బహదూర్ (25) నగరానికి వలస వచ్చి వెస్ట్ మారేడ్‌పల్లిలో ఉంటూ పూల డెకరేటర్ పనులు చేస్తూ జీవనం సాగిస్తున్నాడు. మహ్మద్ ఇమ్రాన్, సందీప్ బహదూర్ మధ్య స్నేహం ఏర్పడింది. ఇమ్రాన్ మారేడ్‌పల్లిలో ఉంటున్న తమ బంధువుల ఇంటికి వారం రోజుల కిందట వచ్చాడు. వీరిద్దరి మధ్యన డబ్బుల విషయంలో మనస్పర్థలు వచ్చాయి. గురువారం అర్ధరాత్రి 11:30 గంటల సమయంలో వెస్ట్ మారేడ్‌పల్లి ప్రధాన రహదారిలోని ఓ బేకరీ వద్ద మహ్మద్ ఇమ్రాన్, సందీప్ బహదూర్ గొడవపడ్డారు. సందీప్ బహదూర్ కోపంతో మహ్మద్ ఇమ్రాన్‌పై కత్తితో దాడిచేసి పొడిచాడు. పోలీసులు ఘటనా స్థలానికి వచ్చి ఇమ్రాన్‌ను 108 అంబులెన్స్‌లో గాంధీ ఆస్పత్రికి తరలించే లోపు మృతి చెందాడు. పోలీసులు కేసు దర్యాప్తు చేస్తున్నాడు.

ఉత్తరాఖండ్ కేంద్రంగా.. నకిలీ ఔషధాలు

ఐదుగురు సభ్యుల ముఠా అరెస్టు

రూ.44.33లక్షల నకిలీ మందులు సీజ్

సిటీబ్యూరో, మార్చి 1 (నమస్తే తెలంగాణ): ఆహార పదార్థాలే కాదు.. రోగుల ప్రాణాలు కాపాడే ఔషధాలు సైతం నకిలీవే. రోగులు వినియోగించే మాత్రలను సైతం కొందరు దుండగులు నకిలీవి తయారు చేసి, బ్రాండెడ్ కంపెనీ పేరుతో మార్కెట్లో విక్రయిస్తూ రోగుల ప్రాణాలతో చలగాటమాడుతున్నారు. ఈ మేరకు సమాచారం అందుకున్న తెలంగాణ డ్రగ్ కంట్రోల్ అడ్మినిస్ట్రేషన్ అధికారులు నగర టాస్క్‌ఫోర్స్ పోలీసులతో కలిసి 'ఆపరేషన్ జై' పేరుతో ఉత్తరాఖండ్‌లోని నకిలీ ఔషధాలు తయారు చేసే స్థావరంపై దాడులు జరిపారు. ఈ దాడుల్లో రూ.44.33లక్షల విలువజేసే నకిలీ ఔషధాలను స్వాధీనం చేసుకుని.. ముగ్గురు నిందితులను అరెస్టు చేశారు. అధికారుల కథనం ప్రకారం.. మూసారాంబాగ్ ఎక్స్‌రోడ్ వద్ద అర్వపల్లి సత్యనారాయణ నకిలీ ఔషధాలను వంగరి నవీన్‌కు విక్రయిస్తుండగా.. సమాచారం అందుకున్న డీసీఏ అధికారులు.. టాస్క్‌ఫోర్స్, స్థానిక పోలీసులతో కలిసి నిందితులను పట్టుకున్నారు. వారి వద్ద నుంచి రూ.7.34లక్షల విలువజేసే 27,200 నకిలీ యాంటి బయోటిక్ మాత్రలను స్వాధీనం చేసుకున్నారు. అనంతరం అర్వపల్లి సత్యనారాయణ, వంగరి నవీన్‌ను అదుపులోకి తీసుకుని విచారించగా.. మీర్‌పేటకు చెందిన గండ్ల రాములు వద్ద ఈ నకిలీ మందులు కొనుగోలు చేసినట్లు వెల్లడించారు. దీంతో రాములును సైతం అదుపులోకి తీసుకుని విచారించగా.. ఉత్తరాఖండ్‌లోని విశద్‌కుమార్ వద్ద కొనుగోలు చేసినట్లు తెలిపాడు. అంతే కాకుండా.. ఉత్తరాఖండ్, కొత్‌ద్వార్ ప్రాంతంలోని నెక్టర్ హెర్బ్స్ అండ్ డ్రగ్స్ పేరుతో నిర్వహిస్తున్న కంపెనీలో సచిన్‌కుమార్ అనే మరో వ్యక్తితో కలిసి విశద్‌కుమార్ నకిలీ ఔషధాలను తయారు చేసి, దేశంలోని వివిధ రాష్ట్రాలకు సరఫరా చేస్తున్నట్లు విచారణలో వెల్లడైంది.

ఈ మేరకు డీసీఏ అధికారులు, నగర టాస్క్‌ఫోర్స్ పోలీసులు, మలక్‌పేట పోలీసులతో కలిసి ప్రత్యేక బృందంగా ఏర్పడి ఉత్తరాఖండ్‌కు వెళ్లారు. గత నెల 29న ఉత్తరాఖండ్‌లోని నెక్టర్ హెర్బ్స్ అండ్ డ్రగ్స్ కంపెనీపై దాడులు జరిపారు. ఈ దాడుల్లో ఓమ్నిసెఫ్-ఒ 200, అరిస్టో ఫార్మస్యూటికల్ ప్రై.లి. లేబుల్స్‌తో పాటు వివిధ బ్రాండెడ్ కంపెనీలకు చెందిన రూ.44.33లక్షల విలువజేసే నకిలీ ఔషధాలను సీజ్ చేశారు. నకిలీ ఔషధాలు తయారు చేస్తున్న సచిన్‌కుమార్, విశద్ కుమార్‌ను ఈ ప్రత్యేక బృందాలు అదుపులోకి తీసుకుని విచారిస్తున్నాయి.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్

BORE WELLS

★శ్రీ వెంకటేశ్వర బోర్‌వెల్స్: 4 1/2 - 800 Fts., 6 1/2 - 2000 Fts., రీబోర్ & ఫ్లషింగ్ రీజనబుల్ ప్రైస్. సంప్ర: శ్రీనివాస్‌రెడ్డి, ఫోన్: 9000193999, 90002 93999. NT-313891

PEST CONTROL

★చెదలు, బొద్దింకలు నివారణ: న్యూ కన్‌స్ట్రక్షన్ ట్రీట్‌మెంట్ 10 సంవత్సరాల గ్యారెంటీ మరియు శానిటైజర్ స్ప్రే కొరకు సంప్ర: 9392468282, 8333030227. NT-319375

★ARG పెస్ట్ కంట్రోల్, సర్వీస్, చెదలు 2BHK 2,000/-, 3BHK 2,500/-, బొద్దింకలు జెల్ 599/- చీమలు, ఎలుకలు, నల్లులు, బల్లులు, న్యూ కన్‌స్ట్రక్షన్ 10 yrs. వారెంటీ. Ph: 9912808736. NT-319960

PACKERS & MOVERS

★Sri Sai Packers & Movers Local and all over India, Resonable Price. Head Office Nacharam: 27176927, Ameerpet: 9866379391, DSNR: 9666993927, KKP: 9949513929, MP: 9848263927, ECIL: 9666983927. NT-319968

GOLD FINANCE

★మీ బంగారం బ్యాంకుల్లోగానీ, మార్వాడీ షాప్స్, ఏ ఇతర ఫైనాన్స్‌లలో ఉన్నా, మా డబ్బుతో విడిపించి మార్కెట్ ధరకు కొనబడును. Ph: 9100329739. NT-319697

TOURS & TRAVELS

★27/03 - 8 జ్యోతిర్లింగాలు, 4 ద్వారకలు 13 రో॥; ★11/04 - కాళీ, నేపాల్, ముక్తినాథ్ 13 రో॥; ★29/04 - రామేశ్వరం - 22 యా॥, 10 రో॥; ★29/04 - భువనేశ్వర్, గిజాదేవి, బైద్యనాథ్, కలకత్తా, గంగాసాగర్, గౌహతి కామాఖ్య; ★11/05 - అరికైలాష్ మరియు బద్రి, కేదార్, అష్టవినాయకులు, కర్ణాటక యాత్రలకు సంప్ర॥ భాస్కరరావు, 9848486847. NT-311575

★మహాదేవ టూర్స్: ప్రతినెల కాశీ యాత్ర, 11/04 - కామాఖ్య; ★12/05, 26/05 - చార్‌ధామ్; ★02/07, 16/07 - నవదేవి అమర్‌నాథ్; ★25/04 - ముక్తినాథ్; ★11/04 - రామేశ్వరం @ 9908844377. NT-311964

OLD AGE HOME

★మీన్స్ వృద్ధుల సేవా సంస్థ నందు వృద్ధులకు, బెడ్ పేషెంట్స్‌కు, దీర్ఘవ్యాధులతో ఉన్నవారికి, మానసిక, శారీరక వికలాంగులకు 24 గం॥ వైద్య, భోజనం, వసతి. ECIL, Hyd. సంప్ర: 9949520296, 7981467036, 9700006699. NT-319830

RESTAURENT FOR SALE

★ప్రముఖ గ్రీన్ బకెట్ బిర్యానీ రెస్టారెంట్ యొక్క ఫ్రాంచైజీ, దమ్మాయిగూడ, నాగారం, ECIL పరిధిలో అమ్మకానికి కలదు. ఆసక్తి కలిగినవారు సంప్రదించగలరు. Cell: 9177922446, 9948273100. NTW-323218

OPEN PLOTS FOR SALE @ MALKAPUR, SANGAREDDY

HMDA Approved Layout very Near to Mumbai Highway & IIT KANDI & TOSHIBA, very Low Price Plots. Bank Loan also available, avail exciting offers @ launching. Contact: 8143169336 7795905840

FINANCIAL SERVICES

★With / Without Income Proof & Building Permission Plan. Plot / House Purchase / Constn. / Mortgage / Takeover & Topup / NRI / Existing Industry with Latest 1 Yr. Registered Documents & without Old Link Documents can be processed. Ultimate Finsers. Ph: 9246578746. NT-313899

★Without I.T. Returns, Cash Sal, Cibil issues, Latest Registration Documents provide Home & Mortgage, Car Loans from Banks $ NBFC. Ph: 9618515325 / 9989685880. NT-319958

HOME TUTIONS

★Home Tutions for Classes upto 10 (CBSE / ICSE / STATE), Intermediate, Degree, BE / B.Tech., IIT & NEET Foundation, Mains & Advanced, Chess by Talented Tutors. Welcome Male, Female Tutors. Contact: Ascent Study Circle, Ph: 9912353330, 9912340561. NT-319715

RENTAL-GUEST HOUSE

★Guest House / Function Hall at Shamshabad for Marriages / Birthday /Cinema Suitings / Serials & Other Events. 8328120057, 9542350159. NT-311851

PLOT FOR SALE

★షాద్‌నగర్ మున్సిపల్ పరిధిలో గజం: 15,999/- వేలకే HMDA Approvedతో ఇల్లు కట్టుకోవడానికి రెడీగా ప్లాట్స్ కలవు. మార్కెటింగ్ టీం కావలెను. Ph: +91 9030591797. NT-319386

★షాద్‌నగర్ @ కేశంపేట టౌన్‌లో DTCP లేఔట్‌లో ఫుల్ డెవలప్‌మెంట్స్‌తో, 0% ఇంట్రస్టుతో, 20 EMI పద్ధతిలో ఓపెన్ ప్లాట్స్ కలవు. డైరెక్ట్ కంపెనీ ఆఫర్, ఫ్రీ సైట్ విజిట్ కొరకు సంప్ర: 9949695027. NT-319836

★కేవలం 6 లక్షలకే ప్లాటు శ్రీగంధం చెట్లతోపాటు. కేవలం 8.50 లక్షల ప్లాటుతో ప్రతినెల రూ. 12,000/- రెంటు నెలకు. 7893397527. NT-311590

★Shamirpet, Medchal Dist.-194 Sq.yards - Plot for Sale. Akshita Inspiring Edge, Plot No. 44, HMDA Fully Developed Layout. Ph: 9703544199. NT-311541

★Open Plot 267 Sq.yrds, N/W Facing, Both 40' Road Facing, Aushapur, Near Highway Road, Ghatkesar. Ph: 9603159939. NT-311576

LAND FOR SALE

45 ఎకరముల వ్యవసాయ భూమి అమ్మబడును. HYD. నుండి 65 KM. ఎర్రటి నేల, ZP రోడ్ ఫేసింగ్, పుష్కలంగా నీటి వసతి కలదు. No Brokers. 9553973999/ 7995005999

PLOT FOR SALE

★Two Open Plots 21 & 196 at S.No. 237, Admeasuring 252 Sq.yds. each in NFC Nagar, Near Ghatkesar are for Sale. Interested Parties may Contact: 9052114489, 9866117556. No Agents will be entertained. NT-328053

★ఘట్‌కేసర్‌కి అతి దగ్గరలో మరియు AIIMS హాస్పిటల్ మధ్య HMDA Plots తక్కువ ధరకు కలవు. ఇప్పుడే ఇళ్లు కట్టుకోవచ్చు. కొన్ని Plots కలవు. 9704695889, 9505980640. NT-319713

★ఎర్రచందనం వ్యవసాయ భూమి కొనుగోలు చేసి కోటీశ్వరులు అవ్వండి. ఎకరం, 1/2 ఎకరం, 1/4 ఎకరం ప్లాట్స్ కలవు. సంప్ర: 7989747927. NT-319979

★Plot for Sale Bhongir, Rajapeta Gandhamala, Mahabubnagar Bothpur, HMDA, YTDA DTCP, Farm Sites. EMI Avl. 9392333567 1 Week only. NT-320385

HMDA PLOTS

★విజయవాడ హైవేని ఆనుకొని Choutuppal దగ్గరలో 50 Acres HMDA & RERA అప్రూవ్డ్ విల్లా ఓపెన్ ప్లాట్లు కలవు. స్పాట్ రిజి. ఆ॥డె॥ Bank Loan. Ph: 9989032598. NT-319702

లాంచింగ్ ఆఫర్

★బెంగుళూరు హైవే DTCP అప్రూవ్డ్ కేవలం: రూ. 9,999/-, వరంగల్ హైవే: రూ. 5,500/- & ఫాంప్లాట్లు: రూ. 2,500/-. మీ పిల్లల బంగారు భవిష్యత్తుకై సంప్ర: 9666703666. NT-320384

LAND FOR SALE

★హైదరాబాద్ నుండి నర్సాపూర్ హైవేలో కొడిపల్లి దగ్గర గేటెడ్ కమ్యూనిటీ ఫార్మ్ ల్యాండ్‌లో గజం కేవలం 3 వేలకే. స్పాట్ రిజిస్ట్రేషన్ చేయబడును. మార్కెటింగ్ టీం కావలెను. Ph: +91 9030591797. NT-311558

★నారాయణఖేడ్ దగ్గరలో 1 గుంట భూమి 1.2 లక్షలకు, 5 గుంటలకు 5 లక్షలు మాత్రమే, 1 ఎకరానికి 19.9 లక్షలు భూమి అమ్మకానికి కలదు + మార్కెటింగ్ టీం కావలెను. Ph: 6304614531. NT-319385

FARM LAND FOR SALE

★GBR గ్రూప్ వారి అద్భుతమైన ఆఫర్: కే॥ 6,999/- VIJ హైవే రామోజి ఫిలింసిటీ దగ్గరలో L.B.నగర్ నుండి 28 కి.మీ.లో సైట్ కలదు. గే॥ఆ॥డె॥ విత్ ఫ్రూట్స్ ప్లాంటేషన్ (17 రకాలు). Ph: 9989032598. NT-319748

PLOT FOR SALE @ ISNAPUR TOWN # PATANCHERU